క్లుప్తంగా

నేడు ఎంపీ, ఎమ్మెల్యేల పర్యటన

ఆమనగల్లు: పట్టణంలో ఈ నెల 14న నాగర్‌క ర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించను న్నారని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశ వులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వారు రూ.4 కోట్లతో నిర్మించే బీసీ బాలుర వసతిగృహ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు.

బోనాలకు ఆహ్వానం


ఆచారికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కడ్తాల్: బోనాల ఉత్సవాలకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్‌ను బోనాల ఉత్సవాలకు పోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందజేసి మండల కేంద్రంలో ఈ నెల 16 నుంచి 19వ వరకు నిర్వ హించనున్న ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యంయాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్, ఉత్సవ కమిటీ సభ్యులు చేగూరి రాములు, మల్లేశ్‌గౌడ్, రాంచందర్ నాయక్, కార్తీక్, పాండు, హర్యా, శ్రీను, మహేశ్, శ్రీకాంత్ కుల సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

గణేశ్ మండప నిర్మాణానికి భూమి పూజ


భూమి పూజ చేస్తున్న శ్రీరాంనగర్ కాలనీవాసులు

ఇబ్రహీంపట్నం: గణేశ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి పట్టణంలోని జూనియర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు బుధవారం మండప నిర్మాణానికి భూమి పూజ చేశారు. శ్రీరాంన గర్ కాలనీలో జేఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం వైభవంగా గణేశ ఉత్స వాలను నిర్వహిస్తారు. ఈ ఏడాది కలకత్తా డెకరేషన్‌తో నిర్మించనున్న మండపానికి ఆ కాలనీ వాసులు ప్రత్యేక పూజలు చేసి పను లను ప్రారంభించారు.

న్యాయవాదులకు క్రికెట్ పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న జడ్జి స్వరూప

ఆమనగల్లు: పంద్రాగస్టు సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆమనగల్లు సివిల్ కోర్టు జడ్జి స్వరూప బుధవారం ప్రారంభించారు. విజేతలకు ఈ నెల 15న బహుమతులు అందజేయనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదీలాల్ తెలిపారు. ఈ పోటీలలో సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ, సూపరింటెండెంట్ మురళీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, న్యాయవాదులు రామకృష్ణ, ఆంజనేయులు, శేఖర్, మల్లేశ్, గణేశ్‌గౌడ్, సంతోష్, దేవేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ మాజీ సర్పంచ్ మృతి


లక్ష్మారెడ్డి (ఫైల్)

ఇబ్రహీంపట్నం: అనారో గ్యంతో బాధపడుతున్న రాయపోల్ మాజీ సర్పంచ్ గోదల లక్ష్మా రెడ్డి (71) బుధవారం కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడున్నారు. 1988–1995 వరకు ఏడేళ్ల సర్పంచ్‌గా సేవ లందించి ప్రజల మనిషిగా పేరుగడించారు. కాంగ్రెస్‌లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లో ఉన్నారు. ఆయన అంత్యక్రియలు గురువారం రాయ పోల్ గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మారెడ్డి మృతి విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, ప్రశాంత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేశ్, మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, బల్వంత్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బుగ్గ రాములు సంతాపం ప్రకటించారు.

టీపీఎస్.. ఇక క్యాంపస్

పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం మరో కొత్త జీఓ తీసుకువచ్చింది. ఈ జీఓతో ఆరుట్లలో ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ మరో ముందడుగు పడనుంది.


ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి కొత్త జీఓ
- 1,500 మందితో ఒక విద్యాసంస్థగా ఏర్పాటు చేయాలని నిర్ణయం
- మంచాల టీపీఎస్‌కు రూ.15.23 కోట్లు, ఆరుట్ల టీపీఎస్‌కు రూ.9.86కోట్లు

మంచాల: అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను నిరుపేదలకు అందించాలనే ఆలోచనతో మండల పరిధిలోని ఆరుట్ల జెడ్పీహెచ్‌ఎస్, మంచాల జెడ్పీహెచ్‌ఎస్, నాగర్‌కర్నూల్ జిల్లాలోని వంగూరు, పోల్కంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌ను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషన చైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్(టీపీఎస్)లో అన్ని వసతులు కల్పించి ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన కొనసాగిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యం పెంచారు. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ పరిధిలో 854 మంది బాలికలు, 774 బాలురతో పాటు ఇంటర్ విద్యార్థులు కలుపుకొని 1,628 మంది విద్యార్థులున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు

టీపీఎస్‌లను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇటీవల టీఈసీ/1/2025 సర్క్యులర్ జారీ చేసింది. ఇందుకు జీఓ 117, 127 ప్రకారం ఆరుట్లలో జెడ్పీహెచ్‌ఎస్, మోడల్ స్కూల్, ప్రీప్రైమరీ, ప్రైమరీ పాఠశాలలను కలిపి నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే విద్యా సంస్థగా 1,500 మంది విద్యార్థులు ఉండేలా చూడాలని పేర్కొంది. దీని ప్రకారం మంచాల టీపీఎస్‌లో 36 రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి. మంచాల తెలంగాణ పబ్లిక్ సూక్‌ల్‌కు రూ.15.23 కోట్లు నిధులు కేటాయించగా రవాణా అవసరాలకు రూ.62.50లక్షలు, ఆరుట్ల టీపీఎస్‌కు రూ.9.86కోట్లు కేటాయించగా రవాణా ఖర్చులకు రూ.2.25 కోట్లు వెచ్చించనున్నారు.

ఆరుట్ల టీపీఎస్ పరిధి విద్యార్థుల వివరాలు

తరగతి	బాలికలు	బాలురు	మొత్తం
ప్రీప్రైమరీ	61	65	126
ప్రాథమిక	278	236	514
జెడ్పీహెచ్‌ఎస్	177	183	360
మోడల్ స్కూల్ (6వ–10వ తరగతి)	186	261	447
ఇంటర్	152	29	181

మరింత అభివృద్ధి



ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో 1,500 మంది విద్యార్థులకు బోధనతో పాటు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఇప్పటికే నిధులు మంజూరయ్యాయి. అభివృద్ధి పనులు సైతం వేగవతంగా కొనసాగుతున్నాయి.

– ఎల్.జంగయ్య, ఆరుట్ల

పనులు వేగిరం



ఆరుట్ల టీపీఎస్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. డిజిటల్ తరగతులు, డైనింగ్ రూంలు, ఆట స్థలం, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయ ఏర్పాటు వంటివి పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. భవిష్యత్‌లో మంచి పాఠశాలగా గుర్తింపు తప్పక వస్తుంది.

– కె.భాస్కర్, ఆరుట్ల

ప్రభుత్వ నిబంధనల మేరకు



ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాల కొనసాగుతుంది. 55 మంది ఉపాధ్యాయులతో విద్య బోధన అందిస్తున్నాం. శక్తి వంచన లేకుండా నాణ్యమైన విద్యను అందిస్తాం.

– ఎస్.గిరిధర్ గౌడ్, హెచ్‌ఎం, ఆరుట్ల జెడ్పీహెచ్‌ఎస్

పట్నంలో ‘నషాముక్త్ భారత్ అభియాన్’


ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

ఇబ్రహీంపట్నం: డ్రగ్స్‌కు బానిసలై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాధిక అన్నారు. ‘నషాముక్త్ భారత్ అభియాన్’కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం రాధిక మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని గమనిస్తే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్య వ్యతిరేక కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ డీవీ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, అధ్యాపకులు శ్రీకృష్ణ, నరేందర్‌రెడ్డి, వీరారెడ్డి, నర్సింగ్‌రావు, నీలిమ, ప్రసాద్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామానికి చెందిన రావిచేడ్ జంగయ్య బుధవారం మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం రూ.3 వేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి రూ.4 వేలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి రూ.3 వేలు, పడకల్ గంగపుత్ర సంఘం నుంచి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అంబటి రమేశ్, కృష్ణయ్య, లింగయ్య, భిక్షపతి, నవీన్, సత్తయ్య, మల్లేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో భారీ వర్షం

కొంగరకలాన్, మంగల్‌పల్లిలో అత్యధిక వర్షపాతం

ఇబ్రహీంపట్నం: మండల పరిధిలో బుధవారం మధ్యాహ్నం నుంచి ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు మండలంలో 22.2మీ.మీటర్ల వర్షపాతం నమోదయింది. బుధవారం సాయంత్రం 7 గంటల వరకు పలు చోట్ల భారీ వర్షపాతం నమోదయింది. ఎల్మినేడులో 63.5 మీ.మీ., కొంగరకలాన్‌లో 62.3 మీ.మీటర్లు, మంగల్‌పల్లి 34.5 మీ.మీ. ఇబ్రహీంపట్నంలో 14.8 మి.మీ. దండుమైలారంలో 12 మి.మీ. వర్షపాతం నమోదయింది.

అవగాహన లేని ఎమ్మెల్యే కసిరెడ్డి

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి


మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే తనపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆచారి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్‌పార్టీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీజేపీ ప్రజల పక్షాన ఉద్యమిస్తుందని ఆయన చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమనగల్లులో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి తనపై విమర్శలు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. పదవుల కోసం తాను ఏనాడు పార్టీలు మారలేదని ఆయన ఎద్దేవా చేశారు. ఏడాది క్రితం కల్వకుర్తిలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి రూ.10 కోట్లతో ఆమనగల్లులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని, మరి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఎక్కడ ఏర్పాటు చేశారో ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనా ఎమ్మెల్యే పట్టింపులేని ధోరణితో ఇంతవరకు కళాశాలను ప్రారంభించ లేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రోడ్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారని, అవసరమైన రోడ్లు ఎందుకు నిర్మించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఏడేళ్లక్రితం ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి ఏడాదిలోపు మాడ్గుల మండలం నాగిళకలవరకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పారని... ఇంకా ఎందుకు అందించలేదని ఆయన ప్రశ్నించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెపుతున్నా బీజేపీ కార్యకర్తలకు వచ్చిన ఇళ్లను ఎమ్మెల్యే రద్దు చేశారని ఆయన చెప్పారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం జాతీయ రహదారిని ఆరు లైన్‌లుగా తీసుకురావాలని తనకు సవాల్ విసిరారని కానీ జాతీయ రహదారి ఇరువైపులా పైప్‌లైన్‌లు ఉన్నందున నాలుగు లైన్‌ల రోడ్డుకే అనుమతి లేదని ఆరు లైన్‌ల రోడ్డు ఎలా అనుమతి వస్తుందని ఆయన ప్రశ్నించారు. కనీస అవగాహన లేకుండా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతున్నారని, విమర్శలు మాని కల్వకుర్తి అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆచారి సూచించారు. విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కండె హరిప్రసాద్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, నర్సింహ, శ్రీకాంత్‌సింగ్, మహేశ్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

రోడ్లతోనే గ్రామాలు అభివృద్ధి


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

నందిగామ: రోడ్లతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ అన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడలో బుధవారం ఎస్సీ కాలనీలో సీసీరోడ్డు పనులను పలువురు గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ సబ్ ప్లాన్ కింద హెచ్‌ఎండీఏ నిధులు రూ.14లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సీరటి రవీందర్, మాజీ వార్డు సభ్యుడు కాట్న బాల్‌రాజ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జెగ్గ శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

ఎన్‌పీఆర్‌డీ డివిజన్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్


మాట్లాడుతున్న శేఖర్‌గౌడ్

షాద్‌నగర్: స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) డివిజన్ అధ్యక్షుడు చేగూరి శేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం షాద్‌నగర్ ఆర్డీఓ సరితను ఆ వేదిక నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్‌ను పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో తమకు 5 శాతం మంజూరు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమం కోసం రూపొందించిన చట్టాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మనీలా, విజయ, చిన్నమ్మ పాల్గొన్నారు.


యాచారం: తిరంగా ర్యాలీలో విద్యార్థులు

ఘనంగా.. ‘తిరంగా’


తుర్కయంజాల్ : సాగర్ రహదారిపై..

యాచారం: మండల కేంద్రంలో బుధవారం తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు విజయనాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో వేలాదిగా విద్యార్థులు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సాగర్ రోడ్డుపై ఆర్టీసీ బస్టాండ్ మీదుగా సీహెచ్‌సీ వరకు భారీ జాతీయ జెండాను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు తాండ్ర రవీందర్, నాయకులు రమేష్, విజయ్‌కుమార్, శ్రీశైలం, బీరప్ప, రాజు, శాంతికుమార్, నరేశ్, ఐలేశ్, జంగయ్య పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు సత్తా చాటాం

తుర్కయంజాల్: ఆపరేషన్ సిందూర్‌తో దేశం సత్తా ప్రపంచ దేశాలకు చాటామని బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ సాగర్ హైవేపై బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి రమేష్, మాజీ సర్పంచ్ పాపయ్య గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహ గౌడ్, నాయకులు బల్‌దేవ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధి బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం ఆయన నగరంలోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామాలలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతంలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జంగోజీ, జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీ ప్రజల హక్కులపై దాడి


ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ శ్రేణులు

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్

కడ్తాల్: ఓటు చోరీ దేశప్రజల హక్కులపై దాడి అని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు, ఓటు హక్కును కాపాడేందుకు జరుగుతున్న ఓటు చోరీ ఉద్యమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇందుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ చేస్తున్న ఓటు చోరీ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు వెలికితీసి ప్రజల ముందు పెట్టారని గుర్తు చేశారు. ఇది కేవలం ముగ్గురు నాయకుల అరెస్ట్ కాదని రాజ్యాంగంపై దాడి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి నియంతృత్వాన్ని పెంచుకోవాలని చూస్తోందని ఓటు హక్కుపై ప్రశ్నిస్తున్న నాయకులను జైలుకు పంపించడం దారుణమని మండిపడ్డారు. ప్రజల గొంతుకను అణచాలని చూస్తున్న బీజేపీ ఆశలు ఎప్పటికీ సఫలం కావని, కాంగ్రెస్ ప్రజల కోసం, రాజ్యాంగ పరిరక్షణకు చివరి శ్వాస వరకు పోరాడుతోందని పేర్కొన్నారు. ఓటు హక్కును కాపాడే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి, ఎన్‌ఎస్‌యూఐ మండల ఇన్‌చార్జి ప్రవీణ్, నాయకులు పవన్, దర్శన్, క్రాంతి, ఆకాశ్, మహి , విజయ్, ప్రవీణ్‌గౌడ్, చరణ్, శ్రీకాంత్, సందీప్, రమేశ్, నరేశ్, శ్రీను తదితరులు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లొద్దు

పెద్ద చెరువును పరిశీలించిన ఏసీపీ కేపీవీ రాజు


పెద్ద చెరువు ప్రాంతంలో పర్యటిస్తున్న ఏసీపీ రాజు, సీఐ మహేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది

ఇబ్రహీంపట్నం: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. బుధవారం స్థానిక పెద్ద చెరువు పరిసరాలను ఆయన స్పెషల్ పోలీసు సిబ్బందితో అయన సందర్శించి, ప్రజలకు, మత్స్యకారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. లోతట్టు ప్రాంత బస్తీవాసులు, పాత ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి విపత్తు కలిగిన ప్రజలకు అదుకునేందుకు పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏసీపీతోపాటు సీఐ మహేందర్ రెడ్డి, ఎస్‌ఐలు నాగరాజు, రామకృష్ణ, స్పెషల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

యాచారంలో చెత్త తొలగింపు


చెత్త తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

యాచారం: మండల కేంద్రంలో చెత్త, చెదారం నిల్వ, వ్యర్థాల పారబోతపై పంచాయతీ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. బుధవారం ‘సాక్షి’దినపత్రికలో బుధవారం ప్రచురితమైన ‘చెత్త కదలదు.. మురుగు పారదు’అనే కథనానికి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ స్పందించారు. చెత్త నిల్వ, వ్యర్థాల దుర్వాసనపై పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యపై మండిపడ్డారు. దీంతో ఆయన వెంటనే సిబ్బందిని పురమాయించి చెత్త, వ్యర్థాలను తొలగించారు. దుర్వాసన వస్తున్న స్థలాల్లో బ్లీచింగ్ ఫౌండర్ చల్లించారు. కాలనీల్లో స్పెషల్‌డ్రైవ్ ద్వారా పారిశుద్ధ్యం పనులు చేయించారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం కారణంగా పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386